జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 20-5-2025 పేజీలు : 6

# బోరు మోటర్‌కి మోక్షం ఎప్పుడో

-స్మశాన వాటిక వద్ద బోర్ వేశారు
-మోటర్ బిగించడం మారిచారు..
-కనీస సౌకర్యాలు లేని వైకుంఠ దామం
-సర్పంచ్ లు మారిన ప్రజల కష్టాలు తిరలే..
-ప్రత్యేక అధికారుల పాలనలోనైనా మోక్షం దొరుకేనా...?

3 లో..



ఇల్లందకుంట,మే19 ( ప్రజాజ్యోతి ):
ఇల్లందకుంట మండలం లో పేరుకు పెద్ద ఊరు.. ఎవరైనా మృతిచెందితే అంత్యక్రియల అనంతరం స్నానం చేయడానికి సరైన సౌకర్యాలు లేవు.. వ్యవసాయ బావుల వద్ద కు వెళ్లాల్సిందే, రైతులు అందుబాటులో లేకున్నా సమయానికి కరెంటు లేకున్నా ఎవరింటి వద్ద వారే స్నానాలు చేసే దుస్థితికి ఆ గ్రామంలో ఉంది.. వివరాల్లోకి వెళితే ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో వైకుంఠధామం తెలంగాణ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసినప్పటికీ సరైన వసతులు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.. దీనితోపాటు గ్రామంలో జనాభా ఎక్కువ ఉండడంతో ఊరు పెద్దదవడంతో ఓకే వైకుంఠధామానికి తీసుకురాకుండా సగం ఊరు ప్రజలు పాతర్లపల్లి రోడ్డు లో గల విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన పూర్వకాలం నుండి ఉన్న మరొక స్మశాన వాటిక వద్ద దహన సంస్కరణలు చేస్తారు. ఈ రెండింటి వద్ద అసౌకర్యాలే ప్రజలకు దర్శనమిస్తాయి.

# మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మే 20న ఎలిగేడు మండలం ముప్పిరి తోటలో పర్యటించనున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు
- ముప్పిరి తోట రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహణ సభాస్థల పరిశీలించిన జిల్లా కలెక్టర్

2 లో..



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -19:
ఎలిగేడు మండలం ముప్పిరి తోటలో జరుగును మంత్రుల పర్యటన విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించి మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.



## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల టౌన్, మే 19,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీ దార్లతో ఎస్పీ స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు.

మిగతా 4లో...

# భవిష్యత్ మళ్లీ బిఆర్ఎస్‌దే..

### మాజీమంత్రి బోయినిపల్లి వినోద్ కుమార్



4 లో..

మల్యాల (మే 19) ప్రజా జ్యోతి:
భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని ఏలబోయేది బిఆర్ఎస్ పార్టీనే అని కరీంనగర్ మాజీమంత్రి బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన కార్యక ర్తల సమావేశానికి ముందు బోయినిపల్లి వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తో కలిసి కొండగట్టు ఆంజనేయస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం విలేకరుల సమావేశంలో మాజీమంత్రి బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ అన్ని ఆలయాల కన్నా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం ప్రత్యేకమైనదని అన్నారు. కోనేరు నీటి సరఫరా కోసం ఎత్తిపోతల పథకం ద్వారా నిధులు కేటాయించింది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని ఆయన కోరారు.

## దళిత యువకుని పై దాడి చేసిన ఎస్సై ని సస్పెండ్ చేయాలి

### - ఏసీపీకి న్యాయవాదుల వినతి

**సైదాపూర్, మే 19, ప్రజా జ్యోతి :** సైదాపూర్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బత్తుల మహేందర్ అనే దళిత యువకునిపై దాడి చేసిన ఎస్సై భార్గవ్ ను సస్పెండ్ చేయాలని న్యాయవాదులు హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్ జి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బత్తుల మహేందర్ మొలంగూరు నుండి సైదాపూర్ వైపు బండి పై వస్తున్న క్రమంలో లక్ష్మన్న పల్లి గ్రామ శివారులో కెనాల్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, రవికుమార్ లు మహేందర్ ను బండి ఆపమని చెప్పగా బండికి బ్రేకులు సరిగా లేక ఆపే క్రమంలో కొంత ముందుకు వెళ్లి ఆగడం వల్ల మేము చెప్పిన చోట బండి ఆపలేదని చెప్పి బత్తుల మహేందర్ పై దాడి చేయడం వలన అతనికి ఎడమ చెవి భాగంలో బలంగా దెబ్బ తాకడం వలన కర్ణభేరి పగిలి ఎడమ చెవి సరిగా వినబడడం లేదని తెలిపారు. అంతేకాకుండా కంటిపై గుద్దడం వల్ల కన్ను భాగం కమిలిపోయి చూపు మందగించిందనీ తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని అమాయక ప్రజల పై దాడి చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. సైదాపూర్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, రవికుమార్ లను వెంటనే సస్పెండ్ చేసి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, సీనియర్ న్యాయవాది మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అందె వెంకటేశ్వరరావు, న్యాయవాది ములుగు కొండయ్య, సేవ్ ఇండియన్ కాన్స్టెన్సీ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కొత్తూరు రమేష్, జూనియర్ న్యాయవాదులు కలకోటి శ్రావణ్, జి. హరిహరన్ తదితరులు పాల్గొన్నారు.



## పీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### కోనరావుపేట స్టేషన్ లో ఫిర్యాదు





**కోనరావుపేటబీమే. 19(ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలో నిన్నటి రోజున అంబేద్కర్ చౌక్ వద్ద పీఎం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు మీర్యాల్కర్ బాలాజీ డిమాండ్ చేశారు. బిజెపి నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రధాని మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయనను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రపంచ దేశాల అధ్యక్షులేమోడీ వైపు చూస్తున్నారని, ప్రజలంతా ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నా రన్నారు. దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ యూత్ నాయకులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం, నాయకులు దుర్ల శంకర్, యశోద రాజు, ఎడ్ల సుధాకర్, గంగయ్య, మోహన్, రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ,జలంధర్, వేణు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్

**- పేదవాళ్ళను ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది.**

**- ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కౌశిక్ రెడ్డికి సవాల్ విసిరిన ప్రణవ్.**

**- ఆరోపణలు కాదు దమ్ముంటే రుజువు చేయి.**

**- సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక చిల్లర ఆరోపణలు..**



**జమ్మికుంట, మే19( ప్రజాజ్యోతి ):**
ఇందిరమ్మ ఇళ్ల విషయంలో హుజురాబాద్ నియోజకవర్గంలో ఏ వ్యక్తి డబ్బులు తీసుకున్నాడో నిరూపించాలని,చిల్లర ఆరోపణలు చేయడం కాదు దమ్ముంటే రుజువు చేయాలని సవాల్ విసిరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. సోమవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 22,48,500 విలువ చేసే 57 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా తాము పని చేస్తున్నామని,దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పనులను పరిష్కరిస్తూ ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు.అభివృద్ధి సంక్షేమంపై మేము దృష్టి పెడుతుంటే పచ్చ కామెర్ల ఉన్నోనినికి లోకమంతా పచ్చగా కనపడ్డట్టు రీల్ స్టార్ కౌశిక్ రెడ్డి కరీంనగర్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మరో డ్రామాకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్కాంలలో బీఆర్ఎస్ పార్టీ ఆరితేరిందని ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక స్కాం లు చేశారని,ఇప్పుడు అలాంటి స్కాం లకు తావు లేకుండా ప్రజలకు ఉపయోగపడే స్కీం లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందుతుంటే అది చూసి ఓర్వలేని కౌశిక్ రెడ్డి చిల్లర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.గతంలో చెప్పినట్టుగా స్కాం ఎక్కడ జరిగిందో చూపెట్టాలని,కౌశిక్ రెడ్డి లాగా కమలాపూర్ మండలం గుండేడ్ గ్రామంలో గ్రానైట్ వ్యాపారి దగ్గర స్కాం చేసి డబ్బులు తీసుకున్నట్లు కాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ,నియోజకవర్గంలో కొత్తగా 2వేల కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని,రెండేళ్లు ఎమ్మెల్సీ,విప్ గా ఉండి కనీసం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఒక్కటి అయినా లబ్దిదారులకు పంచావా అని ప్రశ్నించారు?మొదటి విడతలో 3500 మంది లబ్దిదారులకు రాజకీయాలకు అతీతంగా ఇళ్లు కేటాయించామని,ఈ సందర్భంగా ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని,నియోజకవర్గంలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినట్టు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారికి ఇందిరమ్మ ఇళ్లు అల్లాట్మెంట్ కూడా నిలిపివేస్తామని హెచ్చరించారు.రాబోయే రెండు,మూడు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు కూడా ప్రారంభం అవుతాయని అన్నారు.గుంట భూమి లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో చోటు కల్పిస్తామని ఇప్పటికే సంబంధిత మంత్రులకు పూర్తి వివరాలు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,యూత్ కాంగ్రెస్,సేవాదళ్,సోషల్ మీడియా,సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-మే 20న ఎలిగేడు మండలం ముప్పిరి తోట లో పర్యటించనున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు**

**-ముప్పిరి తోట రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహణ సభాస్థల పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -19:**
ఎలిగేడు మండలం ముప్పిరి తోటలో జరుగును మంత్రుల పర్యటన విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించి మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మే 20న మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సు అవగాహన కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి .శ్రీధర్ బాబు పాల్గొంటారని తెలిపారు.మంత్రులు పాల్గొనే భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ఉష్ణోగ్రతలు దృష్టిలో ఉంచుకొని అవసరమైన మేర టెంట్, కుర్చీలు, కూలర్ లు వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. సౌండ్ సిస్టం సమర్ధవంతంగా పనిచేసే విధంగా చూడాలని, కార్యక్రమాన్ని నిర్వహణకు ఎక్కడ విద్యుత్ అంతరాయం ఉండడానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నందున ఓఆర్ఎస్ ప్యాకెట్లు, చల్లని నీరు, ప్రాథమిక చికిత్సలతో మెడకల్ క్యాంపు కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఎలిగేడు తహసిల్దార్ బషీరుద్దిన్, ఎంపిడిఓ భాస్కర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోరు మోటర్‌కి మోక్షం ఎప్పుడో

-స్మశాన వాటిక వద్ద బోర్ వేశారు-మోటర్ బిగించడం మరిచారు..

-కనీస సౌకర్యాలు లేని వైకుంఠ దామం-సర్పంచ్ లు మారిన ప్రజల కష్టాలు తిరలే..

-ప్రత్యేక అధికారుల పాలనలోనైనా మోక్షం దొరుకేనా...?



**ఇల్లందకుంట,మే19 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం లో పేరుకు పెద్ద ఊరు.. ఎవరైనా మృతిచెందితే అంత్యక్రియల అనంతరం స్నానం చేయడానికి సరైన సౌకర్యాలు లేవు.. వ్యవసాయ బావుల వద్ద కు వెళ్లాల్సిందే, రైతులు అందుబాటులో లేకున్నా సమయానికి కరెంటు లేకున్నా ఎవరింటి వద్ద వారే స్నానాలు చేసే దుస్థితికి ఆ గ్రామంలో ఉంది.. వివరాల్లోకి వెళితే ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో వైకుంఠధామం తెలంగాణ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసినప్పటికీ సరైన వసతులు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.. దీనితోపాటు గ్రామంలో జనాభా ఎక్కువ ఉండడంతో ఊరు పెద్దదవడంతో ఒకే వైకుంఠధామానికి తీసుకురాకుండా సగం ఊరు ప్రజలు పాతర్లపల్లి రోడ్డు లో గల విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన పూర్వకాలం నుండి ఉన్న మరొక స్మశాన వాటిక వద్ద దహన సంస్కరణలు చేస్తారు. ఈ రెండింటి వద్ద అసౌకర్యాలే ప్రజలకు దర్శనమిస్తాయి.

### బోరు వేశారు మోటారు బిగించడం మరిచారు

గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పూర్వం ఎన్నో ఏళ్ళుగా స్మశాన వాటిక వద్ద అంత్యక్రియలు నిర్వహిస్తారు.. దీనిని దృష్టిలో పెట్టుకొని 8 ఏళ్ల క్రితం అప్పటి సర్పంచ్ సర్వే నంబర్ 248లో బోరు బావి వేయించారు.. కానీ మోటార్ బిగించడం మర్చిపోయారు.సర్పంచ్ లు మారిన అక్కడి సమస్య లో మార్పు రాలేదు.. బోరుకు మోటార్ లేకపోవడంతో దహన సంస్కరణలకు హాజరైన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నానాలు చేయడానికి వ్యవసాయ బావుల వద్ద కి వెళ్ళాలి. రైతుకు అవసరం లేని సమయంలో మోటార్లు వేస్తున్నారని దీనితో పంట కోసే సమయంలో నీరు వచ్చి కోత వెనుకవుతుందని మోటార్లు ఇవ్వడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానవత దృక్పథంతో ఎవరైనా మోటారు వేసుకొనుటకు అనుమతి ఇచ్చినప్పటికీ పొలాల ఒడ్లపై మహిళలకు నడవలేక పొలాలలో పడిపోతున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ ఉన్నప్పటికీ ప్రతిసారి అందించడానికి సిబ్బంది కొరత ఏర్పడుతుందని అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపయోగంలో ఉన్న బోరుకి మోటార్ ని బిగించి ఒక చిన్న గదిని ఏర్పాటు చేసి మహిళలు స్నానాలు చేసి దుస్తులు మార్చుకోవడానికి ఏర్పాట్లు చేయాలని కోరారు.

### వైకుంఠధామం వద్ద అరకొర వసతులు

టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం హయంలో నిర్మించిన వైకుంఠధామంలో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.. దహన సంస్కరణలు రాత్రిపూట అయినట్లయితే వైకుంఠధామం ప్రాంగణంలో కనీసం లైటింగ్ సౌకర్యం లేదు.. దీనిపై అధికారులను వివరణ కోరగా వైకుంఠధామంలో లైటింగ్, బోరు మోటర్ ఇతర సౌకర్యాలు కల్పించినప్పటికీ గ్రామంలోని గుర్తు తెలియని వ్యక్తులు బోరు మోటర్, కరెంటు వైర్, లైట్లు దొంగతనం చేస్తున్నారని తెలిపారు. వైకుంఠధామం వద్ద ఉన్న చేతి పంపు పనిచేయకుండా వృధాగా ఉందని కనీసం దానినైనా మరమ్మతులు చేస్తే బోర్ పంపు ద్వారా స్నానాలు చేయడానికి వీలుగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.. గ్రామంలో రెండు స్మశాన వాటికల వద్ద ఉన్న సమస్యలని అధికారులు పరిశీలన చేసి వృధాగా ఉన్న బోరుకి మోటర్ ని బిగించాలని పనిచేయని చేతి పంపు మరమ్మతులు చేసి ప్రజలకు ఉపయోగపడేలా సహకరించాలని కోరారు.



### మొబైల్ టార్చ్ లైట్స్ మధ్య అంత్యక్రియలు : జవ్వాజి కుమార్ జేకే

సిరిసేడు గ్రామంలో వంగ మధు అనే మా మిత్రుడు కౌలు రైతు వ్యవసాయంలో నష్టం భరించలేక ఆత్మహత్య చేసుకోగా పోస్టుమార్టం చేపించుకొని అంత్యక్రియలు చేసే వరకు రాత్రి సమయం కాగా వైకుంఠధామం స్మశాన వాటికలో కనీసం లైటింగ్ సౌకర్యం లేకపోవడంతో అక్కడికి వచ్చిన బంధుమిత్రుల మొబైల్ ఫోన్ లలో టార్చ్ లైట్ ఆన్ చేసి అంత్యక్రియలు చేయాల్సిన దుస్థితి ఏర్పడినందుకు చాలా బాధపడుతున్నాం. ఇప్పటికైనా మరొకసారి లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.



### అంత్యక్రియల సమయంలో ఇబ్బంది ఎదుర్కొంటున్నాం : భోగం మురళి

గ్రామంలోని స్మశాన వాటిక వద్ద బోరు బావికి మోటర్ లేక అంత్యక్రియల సమయంలో స్నానాలకు ఇబ్బంది కి గురిఅవుతున్నాం.. వేసవి సమయం కావడంతో వ్యవసాయ బావుల వద్ద మోటార్లకు ఫ్యూజులు లేకపోవడంతో ఇటీవల మా మిత్రుడు కాశమల్ల చంద్రమౌళి మృతిచెందితే బంధుమిత్రులం ఎవరి ఇంటి వద్ద వాళ్లే స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.. అధికారులు స్పందించి బోరుకు మోటర్ ని బిగించాల్సిందిగా కోరుకుంటున్నాం.



## సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమిస్తాం

**సిపిఎం పార్టీ ప్రజాసంఘాల కన్వీనర్ గంగిపల్లి కుమార్**

**చొప్పదండి, మే19(ప్రజా జ్యోతి):** స్వాతంత్ర సమరయోధుడు,వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత ప్రజల వేగుచుక్క, కమ్యూనిస్టు గాంధీ,కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో చొప్పదండి మండలంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం పార్టీ ప్రజా సంఘాల కన్వీనర్ గంగి పల్లి కుమార్ అన్నారు.సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో చొప్పదండి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగాగంగిపల్లి కుమార్ మాట్లాడుతూ పేదల పక్షపాతి, కార్మిక,కర్షక ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు.సమాజం పట్ల అతనికి ఉన్న ప్రేమ వర్ణించలేనిదని, పిల్లలు పుడితే స్వార్థం ఏర్పడుతుంది అని కుటుంబ నియంత్రణ చేసుకొని సమాజం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయులని అన్నారు. అగ్రవర్ణాలలో పుట్టి పేరు చివరన రెడ్డి అనే పదాన్ని తొలగించుకొని కుల మతాలకతీతంగా, సమ సమాజ స్థాపనకు కృషి చేశారని , ఆనాటి కాలంలోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారని, కిరాణం కొట్టు పెట్టి లాభాలు లేకుండా పేద ప్రజలకు సరుకులు అందించారని తెలిపారు. పార్లమెంటుకు సైతం సైకిల్ మీద వెళుతూ తన నిరాడంబరతను చాటుకున్న మహనీయులని అన్నారు. కుటుంబం నుండి తనకు సంక్రమించిన ఆస్తిని సైతం పేదలకు పంచిన గొప్ప వ్యక్తిఅని, ఆయన సేవలను కొనియాడారు. కూలి సంఘాలు ఏర్పాటు చేసి, కనీస వేతనాల కోసం, రైతులకు గిట్టుబాటు ధర కోసం పోరాడారని, వీర తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది పేదలను ఏకం చేసి, పోరాడిన వీరుడని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ కుల వ్యవస్థను అంటరానితనాన్ని,అసమానతలను చిన్నతనంలోనే ఎదిరించాడన్నారు. నిత్యం ప్రజల కోసమే పరితపించిన గొప్ప మానవతావాది అన్నారు. దండాలు పెట్టే చేతులతో జెండాలు పట్టించి చెప్పు కింది బతుకులను నిప్పుల్లా మండించిన ధీరుడు అన్నారు. ఎదురించడం తెలియని పీడితులకు పిడికిళ్ళు బిగించడం నేర్పాడన్నారు.మట్టి మనుషుల నుండి మహనీయులను తయారు చేశాడన్నారు. తెలంగాణ మాగాణంలో విప్లవాల విత్తనాలు చల్లి వీర గాధల్ని పండించిన యుద్ధ సేనాని సుందరయ్య అని కొనియాడారు. తెలంగాణతో సుందరయ్యది విడదీయరాని విప్లవ బంధం అన్నారు. దేశానికి మతతత్వం రాజకీయాల్లో చేటు అని ఆనాడే చెప్పారన్నారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రతి అంశాన్ని మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. దోపిడి పై, పీడనపై పోరు సల్పడమే సుందరయ్యకు నిజమైన నివాళి అన్నారు. సుందరయ్య స్ఫూర్తితో మండలంలో బలమైన వర్గ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సుందరయ్య నిరంతరం పేదల పక్షపాతిగా తన జీవితాన్ని త్యాగం చేశారని నేటి సమాజంలో ఎదురవుతున్న ప్రజా సమస్యలపై పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కనకయ్య, చంద్రారెడ్డి, శేఖర్, నాగభూషణం, కృష్ణ హరి, శంకర్ ,అశోక్, పెద్ది రవి, కనకరాజు, రమేష్, అంజయ్య కనకయ్య ,భూమయ్య పాల్గొన్నారు.



## సోషల్ మీడియా మండల కన్వీనర్ బొడ్డుపల్లి సాయి జన్మదిన వేడుకలు

**ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ రమణారావు మక్కాన్సింగ్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 19:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సాయికుమార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ గా పని చేస్తున్నాడు ఆయన జన్మదిన వేడుకలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు రామగుండం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్సింగ్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ రావు శ్రీకాంత్ మోటం రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి**

**కరీంనగర్ క్రైం,మే 19 ,ప్రజాజ్యోతి:**ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఎ.నిరంజన్ రెడ్డి అన్నారు,ఈ సందర్భంగా సోమవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ ఎ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రూరల్ ఏసీపీ శుభం నగరలే ఆదేశానుసారంఇసుక అక్రమ రవాణా చేస్తే తీసుకునే చట్టపరమైన చర్యలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు,ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్,క్వారీల నుండి ఇళ్ళు,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుకను కొనుగోలు చేయాలని సూచించారు.మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని తెలిపారు.అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారికి సంబంధించిన వివరాలను గత 10సంవత్సరాల క్రితం నుండి పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.గతంలో ట్రాక్ట ర్స్ లలో ఇసుక అక్రమ రవాణా చేసి కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైన చేగుర్తి,దుర్శేడ్ గ్రామాలకు చెందిన నలుగురిని కరీంనగర్ రూరల్ మండల్ తహసీల్దార్ ముందు హాజరు పరిచి ఇక ముందు ఎలాంటి అక్రమ రవాణా చేపట్టకుండా ముందస్తుగా లక్ష రూపాయల పూచికత్తు పై బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు,ఈ సమావేశంలో ఎస్ఐ పి.లక్ష్మా రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు,



# బిడ్డకు జన్మనిచ్చి తల్లి మృత్యుఒడిలోకి

**-ఊరుతండాలో విషాదం..**

**కోనరావుపేట:మే.19(ప్రజా జ్యోతి):**బిడ్డకు జన్మనిచ్చి తల్లి మృతిచెందిన విషాదకర ఘటన కోనరావుపేట మండలంలోని ఊరుతండాలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపినవివరాల ప్రకారం.. గ్రామపరిధిలోని దేవుని తండాకు చెందిన అజ్మీరా తిరుపతి భార్య అజ్మీరా సుజాత(27) నిండు గర్భిణీతో ఉంది. సుజాతకు తొమ్మిది నెలలు నిండగా ఆదివారం తీవ్ర అస్వస్థతకు గురైంది. గమనించిన కుటుంబ సభ్యులు సిరిసిల్లలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులకు తెల్పి చెప్పారు. ఈక్రమంలో ఆపరేషన్ చేయించడంతో ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. కాగా సుజాతకు అధిక రక్తస్రావం కావడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు సుజాత బ్రతకడం కష్టమేనని చెప్పారు. సోమవారం సుజాత చికిత్స పొందుతూ మృతిచెందగా తండాలో విషాదాఛాయలు అలుముకున్నాయి. అంత్యక్రియల నిమిత్తం మృతుదేహాన్ని తండాకు తరలించగా తండావాసులు పెద్ద ఎత్తున చేరుకుని ఇటు పుట్టిన బిడ్డను, మృతుదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. మృతురాలికి మొదటి కాన్పులో కూతురు ఆరాధ్య పుట్టగా, రెండో కాన్పులో కూతురుకు జన్మనిచ్చిన తర్వాత మృతిచెందింది.



# విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల,మే 19, (ప్రజాజ్యోతి)**

తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ యోగితా రానా ని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్.శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రం లోని 24,000 ప్రభుత్వ పాఠశాలలలో 21 లక్షల పిల్లలకు ఉదయం వేళలో విద్యార్థులకు పోషక ఆహార పానీయం (రాగి జావ) పంపిణి చేయుటకు ఎం.ఓ.యూ కొరకై వినతి పత్రాన్ని అందజేశారు.ఆయన తో పాటు శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ బాధ్యులు ఊటూరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# కన్నుల పండవగ ఉల్లంపల్లిలో హనుమాన్ శోభాయాత్ర

**- 20వేల విలువచేసే స్వామి వారి పల్లకిని అందజేసిన శ్రీకాంత్,శ్రీనురి**

**- జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు**

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

**చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో హనుమాన్ శోభయాత్రను శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు సోమవారం రాత్రి కన్నుల పండవగా నిర్వహించారు. వందల్లో భక్తులు తరలివచ్చి పల్లకి సేవలో ఉన్న ఆంజనేయ స్వామి చిత్రపటం వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు జైశ్రీరామ్ జై హనుమాన్, జై ఆంజనేయం అంటూ పల్లకి సేవలో గ్రామాల్లోని పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు.ఉల్లంపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రీకాంత్ మానస కుటుంబ సభ్యులు,కొలిపాక శ్రీను మంగవ్వ కుటుంబ సభ్యులు దాదాపు 20వేల రూపాయలు విలువ చేసే స్వామివారి పల్లకి సేవను శ్రీ ఆంజనేయ స్వామి భక్త బృందానికి అందజేశారు.ఈనెల 20న మంగళవారం ఉదయం శ్రీ మహాగణపతి పూజ,పుణ్యాహ వచనం,భక్తాంజనేయ స్వామికి పంచామృత అభిషేకం, గణపతి హోమం నవగ్రహ హోమం, తదితర పూజా కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం సామూహిక అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆంజనేయస్వామి దీక్ష పరులు తెలిపారు.ఈ శోభాయాత్రలో ఆంజనేయస్వామి వేషధారణలో దీక్షపరులు తమ భక్తులు చాటారు.ఈ కార్యక్రమంలో కొండ పురుషోత్తం,బుర్ర సంపత్ గౌడ్,కొత్తపల్లి శ్రీకాంత్,కొలిపాక పవన్,జనవేణి అనిల్,కొండ మల్లికార్జున్,కొలిపాక శ్రీనివాస్,దినేష్,శంకర్,చీమూర్తి నరసయ్య,రాజు,బండారి సాగర్,నవీన్, శ్రీనివాస్,మణిదీప్,సిద్దు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల టౌన్, మే 19,(ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీ దార్లతో ఎస్పీ స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# భవిష్యత్ మళ్ళీ బిఆర్ఎస్‌దే..

**మాజీమంత్రి బోయినిపల్లి వినోద్ కుమార్**

**మల్యాల (మే 19) ప్రజా జ్యోతి:**

భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని ఏలబోయేది బిఆర్ఎస్ పార్టీనే అని కరీంనగర్ మాజీమంత్రి బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన కార్యక ర్తల సమావేశానికి ముందు బోయినిపల్లి వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తో కలిసి కొండగట్టు ఆంజనేయస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం విలేకరుల సమావేశంలో మాజీమంత్రి బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ అన్ని ఆలయాల కన్నా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం ప్రత్యేకమైనదని అన్నారు. కోనేరు నీటి సరఫరా కోసం ఎత్తిపోతల పథకం ద్వారా నిధులు కేటాయించింది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని ఆయన కోరారు. రాష్ట్ర సాధన కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీయే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందన్నారు.అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదేనని, మళ్ళీ కేసీఆర్ యే ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. బిఆర్ఎస్ సర్కారు గత పది సంవత్స రాలలో చేసిన సంక్షేమం అభివృద్ధి ప్రతి గ్రామంలో ప్రజలు గుర్తు చేసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాల్లు దావా వసంత, తుల ఉమా, కొడిమ్యాల, మల్యాల మాజీ జడ్పిటిసిలు పునుగోటి ప్రశాంతి కృష్ణారావు, కొండపల్లల రామ్మోహన్రావు, మండల పార్టీ అధ్యక్షుడు జనగామ శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, నియోజకవర్గంలోని చైర్మన్లు బోయినిపల్లి మధుసూదన్ రావు, ఆయిల్నేని సాగర్ రావు, దూలం బాలగౌడ్, పోలు రాజేందర్, విద్యార్థి విభాగం జిల్లా కోఆర్డినేటర్ జావా మధుసూదన్ రెడ్డి, తాజా మాజీ మండల కో ఆప్షన్ అజారుద్దీన్ ,సర్పంచ్ లు బద్దం తిరుపతి రెడ్డి, అశోక్ నాయకులు చిలుక రవీందర్, నాగి శేఖర్, పోచమ్మల ప్రవీణ్ , కొంక నర్సయ్య, దశరథం, రియాజ్, మిల్కూరి మల్లారెడ్డి, రాజేందర్, గుర్రం మల్లేశం తదితర నాయకులు పాల్గొన్నారు.



# చిన్న ముల్కనూర్ లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

- అన్ని హంగులతో కోటి రూపాయలతో ఆలయ నిర్మాణం..
- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్..
- నెరవేరిన గౌడ కులస్తుల చిరుకాలకోరిక..





**చిగురుమామిడి మే 19 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో దాదాపు కోటి రూపాయలతో నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు రామకృష్ణ బృందం ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. అద్భుతంగా నిర్మించిన ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులైన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య మాట్లాడుతూ ప్రధాన రహదారి పక్కన ఏడు గుంటల పావు స్థలంలో 4సంవత్సరాల కాలంలో దాదాపు కోటి రూపాయలతో భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు.106మంది సభ్యత్వం కలిగిన గౌడ సంఘం సభ్యులమంతా ఐకమత్యంతో భక్తుల సహకారంతో ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు.దశాబ్దాల కల నెరవేరిందని,అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు కోరారు.ఎల్లమ్మ తల్లికి బోనాలు,పోచమ్మ తల్లికి బోనాలు,జోగు తిరుగుట తదితర కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్ర గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,మాజీసర్పంచ్ నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ పెసరి జమున రాజేశం,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,సాంబారి కొమురయ్య,గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య గౌడ్,ఉపాధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ గౌడ్,కార్యవర్గ సభ్యులు గట్టు రాజు గౌడ్,మడ్డి సత్తయ్య, గట్టు తిరుపతి,పైడిపల్లి అంజయ్య,జాగిరి కిషన్,బుర్ర రంగయ్య,పైడిపల్లి అంజయ్య, ముంజ ఐలయ్య,పైడిపల్లి కనకయ్య,పైడిపల్లి తిరుపతి, మల్యాల శ్రీనివాస్,పూదరి వేణుగోపాల్ గౌడ్,చిలువేరి వెంకటేశం,బుర్ర తిరుపతి, నోముల తిరుపతి,పైడిపల్లి అంజయ్య,గట్టు తిరుపతి,వెంకటేష్, పైడిపల్లి నరేష్ రంగు లక్ష్మయ్య మేడి అంబదాస్,రంగు శ్రీధర్,రంగు శ్రీకాంత్,పైడిపేల్లి అనిత,బండారి చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మే 22 నుంచి మే 28 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**13 పరీక్ష కేంద్రాలలో 4230 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే -19:** జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుండి మే 28 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 2538 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 1692 మొత్తం 4230 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరువాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి , జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మే 20న ఎలిగేడు లో రెవెన్యూ, ఐటీ శాఖ మంత్రుల పర్యటన

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -19:** నేడు ఎలిగేడు మండలంలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి మధ్యాహ్నం 12.15 నిమిషాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ వద్దకు రెవెన్యూ శాఖ, ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని, మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఎలిగేడు మండలంలోని ముప్పిరి తోట గ్రామానికి రోడ్డు మార్గం ద్వారా మంత్రులు చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. మే 20న మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సు అవగాహన కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం మంత్రులు ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలోని స్థానిక ఎమ్మెల్యే నివాసంలో భోజనం చేసి మధ్యాహ్నం 3 గంటల 15 నిమిషాలకు పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ ద్వారా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు బయలు దేరుతారని, మంత్రుల పర్యటనకు జిల్లాలో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతనంగా సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య యువజన సంఘం



**జమ్మికుంట,మే 19 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణ సీఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించి రామకృష్ణ గౌడ్ ని జమ్మికుంట ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు తంగళ్లపల్లి శ్యామ్ కిషోర్,కోశాధికారి ఎక్కటి సంతోష్,ఉపాధ్యక్షులు పెద్ది సంతోష్, శ్రీధర్, కార్యదర్శి పబ్బతి రాకేష్,మాజేటి వెంకటేష్ కలిశారు. రానున్న రోజుల్లో ఆర్యవైశ్య యువజన సంఘం సోషల్ ఆక్టివిటీలో సేవభావం తో ముందుంటుందని వారు తెలిపారు.

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**కోనరావుపేట: మే.19(ప్రజా జ్యోతి) :** వేములవాడ రూరల్ పాజుల్ నగర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాప మహెూత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించరూ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.అనంతరం ప్రభుత్వ విప్ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు.

# నారీ శక్తిని ప్రపంచానికి చాటాలి

**బీజేపీ నాయకురాలు బండారు శైలజ**

**జగిత్యాల, మే 19, (ప్రజాజ్యోతి)**
భారతదేశంలోని మరాఠా మాల్వా రాజ్యానికి చెందిన అహల్యబాయి రాణి హెూల్కర్ న్యాయమైన పాలకురాలుగా, నైపుణ్యం కలిగిన పరిపాలనాధికారిణిగా మరియు గొప్ప నిర్మాణకర్త దాతగా ఆమె జీవితం ప్రజా సంక్షేమానికి అంకితం చేశారని ముఖ్య అతిథి బండారు శైలజ అన్నారు. అహల్యబాయి 300 సంవత్సరాల జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా ఈనెల 21 నుండి 31 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించాలని బీజేపీ కేంద్ర నాయకత్వం పిలుపునిచ్చిందని అన్నారు. పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మండల కమిటీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆ కాలంలో బాలికలకు చదవడం రాయడం నేర్పించారని మొగులుల కాలంలో ధ్వంసం చేయబడ్డ వందలాది గుళ్లను పునరనిర్మాణం చేసిందని ధర్మసత్రాలు నిర్మించి భక్తుల సౌకర్యార్థం రోడ్లను నిర్మించిందని అన్నారు. ఎనిమిదేళ్ల వయసులో పెళ్లి చేసుకొని కుటుంబ భాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి తక్కువ కాలంలోనే భర్తను కొడుకును మామను కోల్పోయిన మొక్కవోని దీక్షతో సొంతంగా 500 మంది మహిళలతో సైన్యాన్ని ఏర్పరచుకొని శత్రువుల గుండెల్లో కొరకరాని కొయ్యగా మారిందని తన పాలనలో రైతులను రైతు కూలీలను శిల్పులను ప్రోత్సహించినదని అన్నారు. ఆమె 28 సంవత్సరాల పాలన శాంతి, స్థిరత్వం మరియు శ్రేయస్సు యొక్క కాలంగా



గుర్తుండిపోతుందని ఆమె తన ప్రజలకు అందుబాటులో ఉండేవారని వారి సమస్యలను పరిష్కరించడానికి న్యాయాన్ని నిష్పక్షపాతంగా అందించడానికి ప్రతిరోజూ బహిరంగ దర్బార్ నిర్వహించేవారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నరేంద్ర మోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని అందుకే ఇతర దేశాల్లో సైతం గుళ్ళు నిర్మిస్తున్నారని భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి తెలియజేస్తున్నారని అన్నారు. ఈసమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, కార్యక్రమ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాలా తిరుపతి నాయకులు వడ్డెపెల్లి శ్రీనివాస్ కమిటీ సభ్యులు సాంబారి కళావతి దురిశెట్టి మమత వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ స్కూల్ బస్సులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

**జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్**



**కోరుట్ల మే 19 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలోని కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు సకాలంలో స్కూల్ వాహన పత్రాలు చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ తెలిపారు. శనివారం రోజున కోరుట్ల రవాణా శాఖ కార్యాలయంలో కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల స్కూల్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ మాట్లాడుతూ ప్రవేట్ స్కూల్ బస్సులకు సంబంధించి వాహనాలను ఫిట్నెస్, పర్మిట్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, టాక్స్, వాహన డ్రైవర్ కు తగిన అర్హతలు గల లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. ప్రవేట్ స్కూల్ బస్సులో హెవీ లైసెన్స్ పొంది కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్ల మాత్రమే ఉపయోగించుకోవాలని, ప్రవేట్ స్కూల్ బస్ నడిపేందుకు డ్రైవర్లు 60 సంవత్సరాల పైబడిన వారు ఉండకూడదని, ప్రవేట్ స్కూల్ బస్సుల్లో మెడికల్ ఎమర్జెన్సీ ఫస్ట్ అండ్ కిడ్స్, ఫైర్ ఎగ్జిట్స్ తప్పక కలిగి ఉండాలని తెలిపారు. స్కూల్ బస్సుల పట్ల స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సుల యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్ బస్సుకు సంబంధిత ధ్రువపత్రాలు సకాలంలో కలిగి ఉండాలని, లేకుంటే స్కూల్ బస్సుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ గిరీష్, వజ్ర, రవాణా శాఖ సిబ్బంది, వివిధ పాఠశాల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతి, బడుగు బలహీన వర్గాల అభివృద్దే టిడిపి ధ్యేయం

**కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్**

**కోరుట్ల మే 19 ప్రజాజ్యోతి ప్రతినిధి**
మహిళా అభ్యున్నతి, బడుగు బలహీన వర్గాల అభివృద్దే టిడిపి ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మున్సిపాలిటీలోని వివిధ వార్డులు,



మండలంలోని గ్రామాలలో కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ సోమవారం తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి తెలుగు మహిళలు, బీసీలు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. రానున్నది నిశ్శబ్ద విప్లవమని, టిడిపి అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీకి గత వైభవం వస్తుందని తెలంగాణ ప్రజలు గతంలో ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి చేసిన అభివృద్ధికి ఇప్పుడు మళ్లీ పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. మహిళలకు, బీసీలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు బాలే మారుతి, కటకం మహదేవ్, ఈర్నాల గంగులు, నరహరి, మహిళా నాయకురాలు కే. దివ్య, జ్యోతి, విజయ, పద్మ, మాలశ్రీ, శాంత, అంజలి, కళ్యాణి, సోనీ, రాణి, చంద్రకళ, లీల, రాధ తదితర మహిళలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 4 రోజులు జైలు శిక్ష

**జగిత్యాల,మే 19, (ప్రజాజ్యోతి)**
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గొల్లపల్లి ఎస్.ఐ సతీష్ తమ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో ఆళ్ళ రవీందర్ 45వయసు,వెలుగుమట్ల గ్రామానికి వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా , అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగ అతనికి 4 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది గొల్లపల్లి ఎస్.ఐ సతీష్ మాట్లాడుతూ.మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని సూచించారు.

## జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ బదిలీ

**జగిత్యాల డిఎస్పీగా ఎన్. వెంకటస్వామి**

**జగిత్యాల,మే 19, (ప్రజాజ్యోతి)**



జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ ను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. జగిత్యాల డిఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న రఘు చందర్ ను ఇంటలిజెన్స్ డిఎస్పీగా బదిలీ చేశారు. కాగా జగిత్యాల డిఎస్పీగా ఎన్.వెంకటస్వామి నియమితులయ్యారు. ఎన్.వెంకటస్వామి రామ గుండం సిసిఎస్ ఏసీపీగా కరీంనగర్ టౌన్ ఏసీపీగా అదనపు బాధ్యతలు చేపడుతుండగా ఆయనను జగిత్యాల డిఎస్పీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## ప్రజావాణి లో తమ సమస్యలపై కలెక్టర్ కు 18వ వార్డు ప్రజల వినతి

**జగిత్యాల టౌన్,మే19,(ప్రజాజ్యోతి)**



జగిత్యాల పట్టణంలో పాత బస్టాండ్ వద్ద గల రైతు బజార్ బయట కొందరు రైతులు రోడ్డు ఆక్రమించి కూరగాయలు అమ్ముతుండడం తో స్థానికంగా నివసిస్తున్న వారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులు అక్కడ ఉన్న రైతు బజార్ లోపల కూరగాయలు అమ్ముకునేలా చర్యకు తీసుకోవాలని ప్రజావాణి లో కలెక్టర్ కు విన్నవించారు.

## వ్యక్తి పై కేసు నమోదు

**కొడిమ్యాల,మే 19,(ప్రజాజ్యోతి):**




మండలంలో మహిళ ఉద్యోగిని వేధించిన ఘటనలో ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు స్థానిక ఎస్సై సందీప్ తెలిపారు. వారి కథనం మేరకు మండలంలోని తిప్పాయపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ,మానసికంగా వేధించి తను రిపోర్టర్ నని నీపై పత్రికలో తప్పుగా వార్తలు రాస్త అని ఇబ్బందులకు గురి చెయ్యడంతో ఆమె పోలీస్ లను ఆశ్రయించగా అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల మే 19 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల మండలం జోగినపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మడేలేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఇంద్రల హరీష్, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.